తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
30 ఎప్రిల్ 2026
సంపుటి 03
సంచిక 202
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## రాష్ట్రంలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

- 90 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం
- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- మిల్లులకు చేరిన 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 29తరంగాలు ప్రతినిధి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు పక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు

మిగతా 2వ పేజిలో..

# ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం

- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ
- 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు సమస్యరాదు
- అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కిషన్‌రెడ్డితో మాట్లాడి మహారాష్ట్రను ఒప్పించాలి
- ఉత్తమ్‌ను ఆదేశించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్ 29 తరంగాలు ప్రతినిధి తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం

మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

- కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్ 29 తరంగాలు ప్రతినిధి రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఏమాత్రం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పెట్రోల్ డీజిల్ కొరతపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు విషయం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయొద్దన్నారు.

నేతలు, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళంలో పడొద్దన్నారు. తొందరపడి పెట్రోల్,డీజిల్ ను ఇండ్లలో నిల్వ ఉంచుకోవద్దన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ప్రజల అవసరాలకు కావాల్సినంత స్టాక్

మిగతా 2వ పేజిలో..

## సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ



- తనపై నమ్మకంతో డిజిపిగా నియమించినందుకు కృతజ్ఞతలు
- నేడు పదవీవిరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి
- 1న బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్

హైదరాబాద్,ఏప్రిల్ 29 తరంగాలు ప్రతినిధి తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- మొత్తం 95.1 శాతం ఉత్తీర్ణత
- 96.26 శాతం ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు
- ఫలితాల్లో ములుగు జిల్లా ఫస్ట్..హైదరాబాద్ లాస్ట్

హైదరాబాద్,ఏప్రిల్29 తరంగాలు ప్రతినిధి తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ

మిగతా 2వ పేజిలో..

# ఐదు రాష్ట్రాల్లో విజయంతో హ్యాట్రిక్

- బెంగాల్లో ఓటింగ్ పెరగడం ప్రజల ఉత్సాహానికి సంకేతం
- బెంగాల్లో బిజెపి అధికారంలోకి రాబోతోంది
- మే4న ఫలితాలతో ఇది రూఢీ కానుంది
- గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోడీ



లక్నో,ఏప్రిల్ 29 తరంగాలు ప్రతినిధి పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణ ంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి

మిగతా 2వ పేజిలో..

## ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు



- ప్రతిపాదనలు సిద్ధం చేశాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 29 తరం గాలు ప్రతినిధి ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలి. బోర్లు వేస్తున్న

మిగతా 2వ పేజిలో..

# మేము చేయని ప్రజా పోరాటం లేదు

- మంత్రి పదవి కావాలని ఎప్పడూ అడగలేదు
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్



హైదరాబాద్,ఏప్రిల్29 రాష్ట్రంలో టీజేఎస్ పాల్గొనని ప్రజా పోరాటాలు లేవని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం పాల్గొన్నారు. రాజకీయా వ్యూహాల్లో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతిచ్చాం. మంత్రులం, ఎమ్మెల్యేలం కావాలని మాకు లేదు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు. అవసరమైనప్పుడు ప్రజలకు తోడుగా ఉన్నాం. మే 12న జరిగే ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటాం అని అన్నారు. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం. ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా

ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజక వర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

➢ మొదటి పేజి తరువాయి

వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

➢ మొదటి పేజి తరువాయి

సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. అచిఖఖా డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఔఆఃూంకు సమగ్రంగా సమాచారం అందించాలి.' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు.

# సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

➢ మొదటి పేజి తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇప్పుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్30న పదవీవిరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే మే 1న సీవీ ఆనంద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారుల్లో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి. ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపిన విషయం తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ కావడంతో డీజీపీ హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్(–హెచ్‌ఓపీఎఫ్)గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి డీజీపీలు నియమితులైన అందరూ తొలుత ఇంచార్జి డీజీపీగాలు బాధ్యతలు నిర్వహించగా.. సీవీఆనంద్ మాత్రం పూర్తిస్థాయి డీజీపీగా నియమితులు కావడం గమనార్హం. డీజీపీగా 2028 జూన్ వరకు సీవీ ఆనంద్ కొనసాగనున్నారు.

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

➢ మొదటి పేజి తరువాయి

మీడియా ఇన్ ఫ్లూ యెన్సర్లు విషయం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయొద్దన్నారు. నేతలు, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళంలో పడొద్దన్నారు. తొందరపడి పెట్రోల్,డీజిల్ ను ఇండ్లలో నిల్వ ఉంచుకోవద్దన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ప్రజల అవసరాలకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో రోజుకు 6వేల 400 కిలో లీటర్ల పెట్రోల్ అవసరం ఉండగా.. ఈ రోజు 10వేల 300 కిల లీటర్ల పెట్రోల్ సప్లయ్ జరిగిందన్నారు. డీజిల్ 8వేల కిలో లీటర్ల అవసరం ఉండగా..19వేల 300 కిలో లీటర్ల సప్లయ్ చేశామన్నారు. అమెరికా , ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోల్ డీజిల్ దిగుమతిలో కొంత సమస్య ఏర్పడింది వాస్తవమే.. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ పెట్రోల్ డీజిల్ కొరత లేదన్నారు. 88 శాతం చమురు ఉత్పత్తులను ప్రపంచ దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం..మనకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారు కిషన్ రెడ్డి. ఒకవేళ స్టాక్ లేకపోతే పజలకు చెప్తాం.. కావాలనే ప్రతిపక్ష నేతల రేట్లు పెరుగుతాయనిప్రచారం చేస్తున్నారు వారిమాటల నమ్మొద్దన్నారు. రాహుల్ గాంధీ లాంటి ప్రతి పక్ష నేతలు రాజకీయ నేతలు చేస్తున్న పానిక్ కామెంట్లతో ప్రజలు గందరగోళానికి గురవతున్నారు. పెట్రోల్, డీజిల్ ను ఇండ్లలో స్టాక్ పెట్టుకుంటున్నారు.. అసలే ఎండాకాలం ఇది మంచిది కాదని కిషన్ రెడ్డి ప్రజలకు సూచించారు.

# ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం



నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరా లను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులతో భేటీ అయ్యారు.

# ఐదు రాష్ట్రాల్లో విజయంతో హ్యాట్రిక్



చేశారు. మే 4న ఐదు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హోర్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు. 594 కిలోమీటర్ల పొడవైన 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గంగా మాత ఆశీర్వాదంతో ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ సాకారమైందని అన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్‌వేను యూపీ అభివృద్ధికి కొత్త జీవన రేఖగా ఆయన అభివర్ణించారు. పశ్చిమ బెంగాల్‌లో భారీ ఆధిక్యంతో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, సుమారు 36,230 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం జరిగింది. భారతదేశపు అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టులలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే కూడా ఒకటి. ఉత్తరప్రదేశ్‌లో అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే ఇదే కావటం విశేషం. గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఆరు లైన్‌ల యాక్సెస్–కంట్రోల్డ్ కారిడార్. 8 లైన్ల వరకు విస్తరించుకునే అవకాశం ఉంది. 12 జిల్లాల గుండా.. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ వరకు ఈ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించి ఉంది. ఇది కేవలం ఒక రహదారిగానే కాకుండా.. పారిశ్రామిక, లాజిస్టిక్స్, అభివృద్ధి కారిడార్‌గా పనిచేయాలనే భారీ లక్ష్యంతో రూపొందించబడింది.

గంగా ఎక్స్‌ప్రెస్‌వేలోని నాలుగు సెక్షన్లలో మూడింటిని అదానీ గ్రూప్ నిర్మించింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే కారణంగా మీరట్, ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ప్రయాణించాలంటే.. 11–12 గంటల సమయం పడుతోంది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం 6 గంటలకు తగ్గుతుంది.

# రాష్ట్రంలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

హైదరాబాద్,ఏప్రిల్ 29 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు పక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు నడుస్తున్నాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 6,500 లారీలను సిద్ధం చేశారు. ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరింది. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచారు. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతులకు ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. 3.46 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడం ద్వారా 64,779 మంది రైతులకు లబ్ది చేకూరింది. అలాగే, 30,220 మెట్రిక్ టన్నుల సెనగ కొనుగోలు పక్రియ పూర్తయ్యిందని అన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ యాసంగి సీజన్‌లో మొత్తం 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించేందుకు నిరుటి కంటే ఈసారి కేంద్రాల సంఖ్యను పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదించిన 8,525 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623 కేంద్రాలు, సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు, ఇతర సహకార సంస్థల ద్వారా 353 కేంద్రాలు పని చేస్తున్నాయి. అన్ని జిల్లాల్లో దాదాపు 43,000 మంది శిక్షణ పొందిన సిబ్బంది కొనుగోళ్లలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు మంగళవారం నాటికి సుమారు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తయింది. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యంలో దొడ్డు, సన్న రకాలుగా విభజించి సేకరణ కొనసాగుతోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 6,500 లారీలను అందుబాటులో ఉంచారు. ఇప్పటివరకు 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం మిల్లులకు తరలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఆటోమేటెడ్ డ్రైయర్లు, క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచారు. అదనంగా, సుమారు 20 కోట్ల గన్నీ సంచులు ముందుగానే నిల్వ ఉంచారు, తద్వారా కొనుగోళ్లు ఎక్కడా నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.2031 కోట్ల విలువైన ధాన్యం సేకరించగా.. ఇప్పటికే దాదాపు రూ.323 కోట్లు రైతులకు చెల్లించారు. వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ధాన్యంతో పాటు రాష్ట్రంలో ఇతర పంటల కొనుగోళ్లు కూడా కొనసాగు తున్నాయి. ఈసారి 43.20 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి అంచనాలున్నాయి. ఇప్పటివరకు 3.46 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయి. దాదాపు రూ.830.69 కోట్ల విలువైన కొనుగోళ్లతో 64,779 మంది రైతులు లబ్ది పొందారు. 1.25 లక్షల మెట్రిక్ టన్నుల సెనగ పంట దిగుబడి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు 30,220 మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగింది. దీనివల్ల 15,933 మంది రైతులు లబ్ది పొందారు. పొద్దుతిరుగుడు పంటకు 19,808 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేయగా, ఇప్పటివరకు 3,492 మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తయింది. 2,512 మంది రైతుల నుంచి కొనుగోళ్లు జరిగాయి. అన్ని జిల్లాల్లో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా కొనసాగుతున్నాయి. రైతులకు కనీస మద్దతు ధర అందించటంతో పాటు సౌకర్యవంతమైన సేవలు, తక్షణ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చ

## అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ ప్రారంబించిన శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్ 29 ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ హైనెకెన్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' పేరిట ఏర్పాటయ్యింది. దాదాపు 76వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను బుధవారం రాష్ట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు.ఇది ఫైనాన్స్, డిజిటల్, టెక్నాలజీ, అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ సర్వీసులను అందించే స్ట్రాటజిక్ సెంటర్ గా పని చేయనుంది. ప్రస్తుతం 300 మందికి పైగా నిపుణులకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1600కు చేరుకోనుంది.ప్రపంచ బ్రూయింగ్ రంగంలో 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఒక దిగ్గజ సంస్థ హైనెకెన్. ప్రపంచవ్యాప్తంగా 190కి పైగా దేశాల్లో హైనెకెన్ ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి.

# అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

**అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ దాదాపుగా ఇదే అంచనా**

**ముఖ్యమంత్రిగా హిమంత్ బిశ్వశర్మకే ప్రజల ఓటు**



గౌహతి,ఏప్రిల్ 29 అస్సాంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకోబోతోంది. బీజేపీ వరుసగా హ్యాట్రిక్ విజయం అందుకోనుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. బీజేపీ 85 నుంచి 95 సీట్లు గెలుచుకోనుందని మ్యాట్రిజ్ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. కాంగ్రెస్ పార్టీ 25 నుంచి 32 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. కాగా, బీజేపీ 88 నుంచి 98 సీట్లు గెలుచు కుంటుందని, కాంగ్రెస్ 22 నుంచి 32 సీట్లు, ఇతరులు 3–5 సీట్లు గెలుచుకుంటారని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. 'పీపుల్స్ పల్స్' సైతం బీజేపీకే పట్టం కట్టింది. బీజేపీ 68–72, కాంగ్రెస్ 22–26, ఏజీపీ 7–10, బీపీఎఫ్ 8–9 సీట్లు గెలుచుకుంటాయని తెలిపింది. 'పల్స్ టుడే' అంచనా ప్రకారం బీజేపీకి 88–92 సీట్లు, కాంగ్రెస్‌కు 29–32, ఇతరులకు 4–6 సీట్లు వస్తాయి. ఎస్ఏఎస్ గ్రూప్ సైతం బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని తెలిపింది. బీజేపీ 84–90, కాంగ్రెస్ 40–60, ఇతరులకు 2–3 సీట్లు వస్తాయని అంచనా వేసింది. యాక్సిస్ మై' ఇండియా సైతం బీజేపీ క్లీన్ స్వీప్ సాధిస్తుందని ఢంకా బజాయించింది. ఎన్డీయేకు 88 నుంచి 100 సీట్లు వస్తాయని తేల్చిచెప్పింది. కాంగ్రెస్ కూటమికి 24 నుంచి 36 సీట్లు రానున్నట్టు తెలిపింది. 48 శాతం ప్రజలు ముఖ్యమంత్రిగా హిమంత్ బిశ్వ శర్మ వైపు మొగ్గుచూపుతుండగా, 32 శాతం ఓటర్లు కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ వైపు మొగ్గుచూపుతున్నారని పేర్కొంది. కాగా, అస్సాంలో ప్రభుత్వం ఏర్పాటుకు 64 సీట్లు గెలుచుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 9న జరిగిన పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 85.38 శాతం పోలింగ్ నమోదైంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. బెంగాల్ ఎన్నికలు ముగియడంతో బుధవారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి.

## కోక్యాతండాలో ఆధ్యాత్మిక సందడి..


- కన్నులపండువగా కోదండ రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ
- వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొంగులేటి



**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 29 (తరంగాలు) :** కూసుమంచి మండలంలోని కోక్యాతండాలో బుధవారం ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభం, నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రోచ్ఛారణలతో మార్మోగిన తండాఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో ఆయన పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరయ్య, గ్రామనాయకులు బాణొతు సైదా నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన కందాళ...

- గుడి నిర్మాణంకోసం భారీ సాయం అందజేత



**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 29 (తరంగాలు) :** కూసుమంచి మండలం కోక్యతండా గ్రామం నందు శ్రీ అభయాంజనేయ స్వామి, బొడ్రాయి, ధ్వజస్తంభం, ముత్యాలమ్మ విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గుడి నిర్మాణం కొరకు 500116/- ఆర్థిక సహాయం అందజేత.. ఈ కార్యక్రమంలో కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులందరూ భక్తి మార్గంలో నడవాలి మీకు ఎప్పుడు ఏ చిన్న సమస్య వచ్చినా అప్పుడు ఎలా ఉన్నాను ఇప్పుడు కూడా అలాగే ఉన్నానని భరోసా ఇచ్చారు. దేవుని ఆశీస్సులు ఎప్పుడూ మీకు తోడుంటాయని తెలిపారు. మన గ్రామ అభివృద్ధికి, ఆలయ నిర్మాణానికి సహాయం అందించిన వారికి మనం తోడుండాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డిని ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన అల్లం భవ్య శ్రీ 579/600 మార్కులు

- శ్రీ వివేకానంద విద్యాలయ పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేసిన విద్యార్థిని



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 29, తరంగాలు:** బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కేసముద్రం మండలానికి చెందిన వివేకానంద విద్యాలం ఉన్నత పాఠశాల విద్యార్థిని అల్లం భవ్య శ్రీ 600 మార్కులకు 579 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేసింది. భవ్య శ్రీ సాధించిన ఈ అద్భుత విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థినిని శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా 6 గంటలు చదివేదాన్ని.

ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి అంశాన్ని నోట్స్ రాసుకొని మళ్లీ మళ్లీ చదివేదాన్ని. నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే నా విజయానికి కారణం. భవిష్యత్తులో వైద్యురాలిని అయి పేద ప్రజలకు సేవ చేయాలనేది నా ఆశయం అని భవ్య శ్రీ ఆనందం వ్యక్తం చేసింది. పాఠశాల ప్రిన్సిపాల్ నాగులాపాటి ఉమాకర్ మాట్లాడుతూ "భవ్య శ్రీ మొదటి నుంచి చదువులో చాలా చురుకు. కష్టపడే తత్వం, క్రమశిక్షణతో ఈ స్థాయికి వచ్చింది. ఈమెను స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా బాగా చదవాలి" అని సూచించారు.మండల ప్రథమ స్థానం సాధించిన భవ్య శ్రీని పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, గ్రామ పెద్దలు అభినందించి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.

### పదవ తరగతి ఫలితాల్లో

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ ప్రభంజనం



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్. 29, తరంగాలు:** బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారు.పాఠశాల విద్యార్థి బీరెల్లి ఓం సాయి 576 మార్కులు సాధించి మండల స్థాయిలో అగ్రస్థానంలో నిలిచాడు. సముద్రాల లోకేష్ 564 మార్కులు, బొల్లు సాయి అక్షిత్ 561 మార్కులు, సముద్రాల రక్షిత 560 మార్కులు, కుంసోతు గౌతం 557 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబర్చారు.ఈ ఏడాది పాఠశాల నుంచి మొత్తం 91 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 44 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించడం ప్రత్యేకతగా నిలిచింది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయానికి కారణమని కరెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారుఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్, ప్రిన్సిపల్ చిర్ర నరేష్ అభినందించి, సన్మానించారు. విద్యార్థులు ఇలాగే మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి





- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్.29, తరంగాలు:** బుధవారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలం ఉప్పరిగూడెం, కాంపల్లి, కురవి మండలలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు, జిల్లా వ్యాప్తంగా సహకార శాఖ 150, ఐకెపి 50, గిరిజన కార్పొరేషన్ 8, మెప్మా 1, శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొత్తం ( 209 ) కేంద్రాల నుండి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 3934.860 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు,అకాల వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు .ప్రభుత్వం సూచించిన ప్రకారం మ్యాచర్ వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని, ధాన్యం కేంద్రాల వద్ద త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రవాణా చేయు విషయంలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాలను సిద్ధం చేయాలని, గన్ని సంచులు, మ్యాచ్యర్ మిషన్లు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, చేర్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు, కొనుగోళ్లు చేసిన దాన్యంకు సంబంధించి రైతుల ఖాతా వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ సివిల్ సప్లై నరసింహారావు, సంబంధిత నిర్వాహకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు

- మండల విద్యా శాఖ అధికారి - చరణ్ సింగ్




**తరంగాలు, ఏప్రిల్:29, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి** ఖానాపురం మండలంలో ఈరోజు వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ చరణ్ సింగ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఈరోజు వెలువడిన ఫలితాలలో ఖానాపురం మండలం వ్యాప్తంగా 92 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని మొత్తం 11 పాఠశాలలకు గాను 4 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా 3 పాఠశాలలలో 90 శాతం పైగా ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 100 శాతం ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఫలితాలలో అనత్తీర్ణత సాధించిన విద్యార్థులు కృంగిపోకుండా తక్షణమే సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుల సహకారంతో సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపరేషన్ ప్రారంభించాలని అన్నారు. ఈ సెలవులలో సమయం వృధా కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. మండలం నుండి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 563 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచిన ధారావత్ అనూష మరియు 560 మార్కులు సాధించిన కీర్తన అలాగే 550 మార్కులు సాధించిన భావన భాయ్ లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. వీరే కాకుండా 500 పైగా మార్కులు పదుల సంఖ్యలో విద్యార్థులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్కరూ మునుముందు కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకున్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు

- మండల విద్యా శాఖ అధికారి - చరణ్ సింగ్




**తరంగాలు, ఏప్రిల్:29, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి** ఖానాపురం మండలంలో వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ చరణ్ సింగ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ వెలువడిన ఫలితాలలో ఖానాపురం మండలం వ్యాప్తంగా 92 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని మొత్తం 11 పాఠశాలలకు గాను 4 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా 3 పాఠశాలలలో 90 శాతం పైగా ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 100 శాతం ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఫలితాలలో అనత్తీర్ణత సాధించిన విద్యార్థులు కృంగిపోకుండా తక్షణమే సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుల సహకారంతో సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపరేషన్ ప్రారంభించాలని అన్నారు. ఈ సెలవులలో సమయం వృధా కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. మండలం నుండి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 563 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచిన ధారావత్ అనూష మరియు 560 మార్కులు సాధించిన కీర్తన అలాగే 550 మార్కులు సాధించిన భావన భాయ్ లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. వీరే కాకుండా 500 పైగా మార్కులు పదుల సంఖ్యలో విద్యార్థులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్కరూ మునుముందు కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకున్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
గురువారం, 30 ఏప్రిల్, 2026


## అసమానతల నిర్మూలనే జమి లక్ష్యం



**జఫర్గడ్, ఏప్రిల్ 29, (తరంగాలు):**
సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి, సామాజిక న్యాయాన్ని స్థాపించడమే లక్ష్యంగా, జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అశోక్ బాబు సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కన్నారపు పరశరాములు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో జెఎంఐ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో భాగంగా సంస్థపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు, సామాజిక, పర్యావరణ, ఆర్థిక, రాజకీయ న్యాయం సాధించేందుకు అధికార వికేంద్రీకరణ ద్వారా సామాజిక మార్పుకు జెఎంఐ ఒక వేదికగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సంస్థ ఆశయాలను అర్థం చేసుకుని, సభ్యత్వ నమోదు ద్వారా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో నెలకొన్న వివక్షను రూపుమాపేందుకు విద్యావంతులు, యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బి. రాజేందర్, గాదెపాక శ్రీనివాస్, తోడేటి ఆంజనేయులు,వి. స్వామి, ఎండీ రబియా, పి. స్వరూప, ఏ. సోము, వివిధ గ్రామాల యువజన నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సన్మానం

- మండల అభివృద్ధి అధికారి - డాక్టర్ వనపర్తి అద్వైత



**తరంగాలు, ఏప్రిల్:29, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
ఖానాపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి అద్వైత ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 260 పైగా కూలీలకు ఎన్.ఎం.ఎం.ఎస్ అటెండెన్స్ ఇచ్చి పని దినాలు కల్పించినందుకు మండలంలోని ఐదు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ లు ధర్మారావుపేట అసిస్టెంట్ కుమార్, బుధరావుపేట అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, కొత్తూరు అసిస్టెంట్ కిషన్ లాల్, ఖానాపురం అసిస్టెంట్ యాకయ్య, అశోక్ నగర్ అసిస్టెంట్ అరుణ లను ఎంపీడీవో, ఎంపీ ఓ, ఏపీవో, పి ఎస్, ఈజీఎస్ స్టాఫ్ శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఎంపీడీవో అద్వైత మాట్లాడుతూ జిల్లాలో మన మండలం మొదటి స్థానంలో ఉండగా ఈరోజు 1771 మంది కూలీలకు ఎన్.ఎం.ఎం.ఎస్ అటెండెన్స్ ఇచ్చి పని కల్పించడం జరిగింది. సగటున ఒక్కొక్క గ్రామపంచాయతీకి 85 మంది కూలీలు హాజరు అవుతున్నారని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 29, తరంగాలు:**
కేసముద్రం మున్సిపాలిటీ 4వ వార్డ్ సబ్బుటేషన్ కి చెందిన గుగులోత్ బద్రి - దంజి కుమార్తె సరిత - దుర్గ ప్రసాద్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత. ఈ కార్యక్రమంలో ధనసరి మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, మూడో వార్డు కౌన్సిలర్ దారావత్ కిషోర్, సురేష్ తదితరులు ఉన్నారు.

## ద్రవ్య సమీక్ష పాలసీ కోసం సర్వేలు : ఆర్బీఐ




**ముంబై, ఏప్రిల్ 29 తరంగాలు :**
ద్రవ్య విధాన నిర్ణయాల కోసం మూడు ప్రధాన సర్వేలను ప్రారంభించినట్టు బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రకటించింది. వీటిలో ద్రవ్యోల్బణం అంచనాల సర్వే, గ్రామీణ వినియోగదారుల విశ్వాస సర్వే, పట్టణ వినియోగదారుల విశ్వాస సర్వేలున్నాయి. హైదరాబాద్ సహా వివిధ నగరాలు, ఆయా రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాల స్పందనల ఆధారంగా సర్వేలుంటాయి. కాగా, జూన్ 3-5 మధ్య తదుపరి ఆర్బీఐ ద్రవ్య విధాన పరపతి సమీక్ష ఉన్నది.

# పెట్రోల్, డీజిల్ కష్టాలకు కేంద్రమే కారణం..

- కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డి స్పందించాలి..
- యూరియా కొరతలాగే, ఇంధన కొరత స్రుష్టిస్తున్నారు
- గత ప్రభుత్వం ధరణి పేరున దగా చేసింది..
- భూభారతిలో సమస్యలన్నీ పరిష్కారం..
- ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..
- 3 నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ
- మే 4న మెగా జాబ్ మేళాలో ఉపాధి అవకాశాలు
- వరి, మొక్కజొన్న పంటలను కనీస మద్దతు ధరపై కొనుగోలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 29 (తరంగాలు) :**
రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కష్టాలకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని, యూరియా కష్టాలను స్రుష్టించినట్లే ఇంధన కష్టాలు కూడా రాష్ట్రప్రజలపై మోపుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. రాష్ట్రంనుంచి కేంద్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇద్దరు వెంటనే కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రితో మాట్లాడి రాష్ట్రానికి రావాల్సిన వాటా ఇంధనం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం వస్తుందని హెచ్చరించారు. ప్రజల సమస్యలను వారి గడప వద్దనే పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బుధవారం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలను గత పాలకులు విస్మరించడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజల వద్దకు పంపించి దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరించామని అన్నారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా మరోసారి 99 రోజుల ప్రజా ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 13 గ్రామ పంచాయతీలను చేర్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మూడు నెలల్లో న్యాయబద్ధమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించామని, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయడం వల్ల ప్రభుత్వంపై విశ్వాసం పెరగడంతో ప్రజా దర్బార్‌లో వచ్చే దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉంటున్నాయని తెలిపారు.

### ధరణి పేరున గతప్రభుత్వం దగా చేసింది..

ధరణి వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. గత ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసి భూసమస్యలు పరిష్కరించకుండా వదిలేసిందని, వాటన్నింటినీ పరిష్కరించేందుకు ప్రజాప్రభుత్వం భూభారతి ద్వారా పరిష్కరించామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### వారం రోజుల్లో సమస్యల పరిష్కారం..

భూ సేకరణలో వచ్చిన సమస్యలను కూడా పరిష్కరిస్తూ, పెండింగ్ అంశాలను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ సర్వే చేపడుతున్నామని, రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ నమోదు చేసే విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. అందుకోసమే రాష్ట్రంలో ఐదు మండలాలను పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నామని, అందులో ఈ నియోజకవర్గం నుంచి కూసుమంచి మండలం కూడా ఉందని, అందులో భాగంగా రెండు రోజులక్రితం మొదటి రిజిస్ట్రేషన్ కూడా అయిందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా ప్రతి భూమికి ప్రత్యేకంగా భూధార్ నెంబర్ ఇచ్చే వ్యవస్థను ప్రవేశ పెడుతున్నామని తెలిపారు.



### సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందంజ..

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పాలేరు నియోజక వర్గం ముందుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి, మొక్కజొన్న పంటలను పెద్ద ఎత్తున రైతులు పండించారని, వాటిని కనీస మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, పంటకు సంబంధించిన చెల్లింపులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

### మే 4న ఖమ్మంలో మెగా జాబ్ మేళా..

మే 4న ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 80కి పైగా కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. యువత సంబంధిత ఉద్యోగాలు పొందేందుకు సిద్ధం కావాలని కోరారు.



### సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్..

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ కూసుమంచి మండలంలోని మొదటి క్లస్టర్ పరిధిలో నేడు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వీకరించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజల గడప వద్దకే పరిపాలన తీసుకు రావడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తుల్లో సంపూర్ణ కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

# వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

- డీవైఎస్వో డాక్టర్ ఓలేటి జ్యోతి

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్.29, తరంగాలు:**
వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు 2026 నిర్వాహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీవైఎస్వో డాక్టర్ ఓలేటి జ్యోతి బుధవారం నేడు ఒక ప్రక టనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధి కార సంస్థ (సాట్) ఆదేశాల ప్రకారం జిల్లా యువజన, క్రీడల కార్యాలయం మహబూబాబాద్ ఆధ్వ ర్యంలో ఈ నెల 24వ తేదీ నుంచి జూన్ 7 వ రకు 14ఏళ్ల లోపు బాలబాలికలకు వేసవి క్రీడా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రాచుర్యం పొందిన క్రీడల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించబోయే ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్షియల్) లకు గాను సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయస్థాయి క్రీడాకారు లు అయితే వారు సాధించిన ప్రగతికి సంబం, ధించిన ధ్రువపత్రాల కాపీలను దరఖాస్తుకు జత పరచాలన్నారు. ఒక్కరు ఏదేని ఒక్క క్రీడ కు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థాని కంగా ఉండి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించగ లిగే వారు మాత్రమే అధికారిక వెబ్సైట్లో రిజి స్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ యువజన క్రీడల కార్యాల యం ఎస్-16 నందు వ్యక్తిగతంగా మే 01 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 9440630681. ఫోన్ నెంబర్ను సంప్రదించాలని కోరారు.



THARANGALU DAILY NEWS
గురువారం, 30 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## రోగికి కొత్త జీవితం అందించిన మలక్‌పేట్ యశోదా వైద్యులు

- లివర్ క్యాన్సర్‌కు అత్యాధునిక చికిత్స ట్యూమర్ మార్కర్ టెస్టుల ద్వారా
- డాక్టర్ రోహిత్ రెడ్డి



**నల్లగొండ అర్బ్స్, ఏప్రిల్ 29, తరంగాలు :** లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించి పునర్జన్మ కల్పించారని రోగి బంధువులు తెలిపారు.అత్యాధునిక చికిత్స అందించిన సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర లు మాట్లాడుతూ హెపటోసెల్యులార్ కార్సినోమా ( హెచ్ సి సి), సాధారణంగా లివర్ క్యాన్సర్‌గా పిలవబడే ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది,వేగంగా ప్రగతిచెందే క్యాన్సర్లలో ఒకటి. ఇది సాధారణంగా క్రానిక్ లివర్ డిసీజ్ (సీ ఎల్ డి ) ఉన్నవారిలో అభివృద్ధి చెందుతుందన్నారు.హెపటైటిస్, ఫ్యాటీ లివర్, మద్యం సేవనం వల్ల కలిగే లివర్ నష్టం,సిరోసిస్ వంటి కారణాల వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఇది ప్రారంభ దశల్లో పెద్దగా లక్షణాలు చూపించదు.బరువు తగ్గడం, ఆకలి తగ్గడం,అలసట,కడుపులో నొప్పి లేదా వాపు, పసుపు వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ఇప్పటికే ముందడుగు వేసి ఉంటుందన్నారు.దీంతో చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడుతూ చికిత్స క్లిష్టంగా మారుతుందన్నారు.హై రిస్క్ వ్యక్తుల్లో క్రమం తప్పకుండా స్క్రీనింగ్, సమయానుకూల పరీక్షలు,ట్యూమర్ మార్కర్ టెస్టులు చేయడం ద్వారా వ్యాధిని తొందరగా గుర్తించడం సాధ్యమవుతుందన్నారు.ఆధునిక వైద్య సాంకేతికతతో ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంబోలైజేషన్ వంటి మినిమల్ ఇన్వేసివ్ చికిత్సలు,మల్టీడిసిప్లినరీ వైద్య సేవలతో క్లిష్టమైన కేసుల్లో కూడా మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో, లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించమని తెలిపారు.ఈ రోగి క్రానిక్ లివర్ డిసీజ్, టైప్-2 డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడని వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, టార్గెటెడ్ థెరపీ అయిన టీ ఏ సీ ఈ చేయాలని నిర్ణయించారు.డా. రోహిత్ రెడ్డి ఎల్ (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్) పర్యవేక్షణలో, డా. సంకేత్ కులకర్ణి (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్) నేతృత్వంలో ప్రక్రియను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఆసుపత్రుల్లో అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, సమగ్ర చికిత్స విధానాలతో క్లిష్టమైన క్యాన్సర్ కేసులను విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. సమయానికి సరైన నిర్ధారణ, ఆధునిక చికిత్సా విధానాలు, వైద్య బృందాల సమన్వయం ద్వారా రోగులకు మెరుగైన జీవన నాణ్యతను అందించడం తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378

## హైదరాబాద్‌లో హైనెకెన్ జీసీసీ.. ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ఏప్రిల్ 29 తరంగాలు :** ప్రపంచంలో రెండో అతిపెద్ద బ్రూయింగ్ సంస్థ హైనెకెన్.. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభించింది. నానక్‌రాంగూడలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 76 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

హైదరాబాద్‌ను 'గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్టు, జీసీసీలను కేవలం 'బ్యాక్ ఆఫీస్' ఆపరేషన్లకే పరిమితం కాకుండా.. స్ట్రాటెజిక్ ఇన్నోవేషన్స్, హై వాల్యూ ప్రొడక్టివిటీకి కేంద్రాలైన గ్లోబల్ వాల్యూ సెంటర్లు(జీవీసీ)గా మార్చేలా ప్రత్యేక రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. హైనెకెన్ లాంటి దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌ను ఎంచుకోవడం ఇకడి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రెడీ టూ కొలాబరేట్, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిశీల విధానాలకు, పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమన్నారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజాల మొదలు.. తయారీ, కన్స్యూమర్ గూడ్స్ కంపెనీల వరకు తమ వ్యూహాత్మక కేంద్రాల ఏర్పాటు కోసం హైదరాబాద్‌నే మొదటి ప్రాధాన్యతగా చుకుంటున్నాయన్నారు. ఆ జాబితాలో 150 ఏండ్ల చరిత్ర కలిగిన హైనెకెన్ కూడా చేరడం వల్ల ప్రపంచ పటంలో 'తెలంగాణ బ్రాండ్' మరింత విశ్వవ్యాప్తమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం 300 మందికి పైగా నిపుణులకు ఇకడ ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1,600కు చేరుకుంటుందని చెప్పారు.

# సైబర్ క్రైమ్, బాలల రక్షణ, యాంటీ డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కార్యక్రమం

- సిడిపిఓ - మధురిమ

**తరంగాలు, ఏప్రిల్:29, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఐసిడిఎస్, మెప్మా మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని మెప్మా కార్యాలయంలో సైబర్ క్రైమ్, బాలల రక్షణ, యువతను మాదకద్రవ్యాల భారీ నుండి రక్షించేందుకు యాంటీ డ్రగ్స్ నిర్మూలనకై సిడిపిఓ మధురిమ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ హాజరై మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానం కోసం వాడే సెల్ ఫోన్లు సైబర్ క్రైమ్ లకు దారితీస్తున్నాయని ప్రతి తల్లిదండ్రులు వీటిపై ఎప్పటికప్పుడు అవగాహనతో ఉండి అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ప్రవర్తన పట్ల ఎలాంటి మార్పు కనిపించిన వెంటనే స్పందించి పిల్లలకి అవగాహన కల్పించాలని తెలిపారు. షీ టీం, సైబర్ క్రైమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, కెరీర్ పై దృష్టి పెట్టాలని, మాదకద్రవ్యాలకు బానిసలు అయితే భవిష్యత్తు



నాశనమవుతుందని తెలిపారు. గంజాయి లేదా డ్రగ్స్ విక్రయాలు, రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడం కేవలం ప్రభుత్వం లేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ భాస్కర్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీలో మంచిని మాత్రమే స్వీకరించాలని... చెడు వ్యసనాల వైపు దారి మల్లొద్దని వేసవి సెలవులను విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ కోసం మరియు శరీర దారుఢ్యం కోసం వినియోగించుకోవాలని తెలిపారు. పట్టణ సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు తప్పు చేస్తున్నప్పుడు ఒంటరిగా ఉండడానికి ప్రయత్నం చేస్తారని, వారి ప్రవర్తనలో కూడా మార్పులు వస్తాయని వాటిని తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. డ్రగ్స్ కు అలవాటు అయ్యే ముందు సిగరెట్లకు అలవాటు పడతారని, సిగరెట్ అలవాటు ఉంది అనగానే తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని తెలిపారు. సైబర్ క్రైమ్ అనేది ఏ రూపంలో నుండి వస్తుందో తెలియదు కావున వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ వలన ఫోన్లలో డబ్బులు పోయినట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి మాట్లాడుతూ సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిర్మూలన, బాలల రక్షణ సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా మహిళ సంఘాలతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ అరుణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, షీ టీం సిబ్బంది నాగ భవ్య, డాక్టర్ శ్రావణ్, కౌన్సిలర్ లు శ్రీ రామోజీ రోజా రాణి , పొన్నాల మనీషా, వేల్పుల శ్రీలత, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, మెప్మా సి ఎల్ ఆర్ పి సుమలత, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌర్రె రాధ, బత్తిని శిరీష, ఆర్ పి లు, అంగన్వాడి టీచర్ లు, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఫలితాలలో గీతాంజలి పాఠశాలల విద్యార్థుల విజృంభన...

- విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు
- గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్- డాక్టర్ వేములపల్లి సుబ్బారావు

**తరంగాలు, ఏప్రిల్:29, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

విద్యకు కొలమానం ప్రగతి నేటి సమాజంలో విద్యార్థులు ఎక్కువగా వారి యొక్క సృజనాత్మకత శక్తి సామర్థ్యాలు పెంపొందించుకొనుటకు ఎక్కువగా కృషి చేస్తున్నారు. అలాంటప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని భావిస్తున్నారు. దానిని సాధించేందుకు గీతాంజలి విద్యా సంస్థ ఎల్లప్పుడూ విద్యార్థులకు చుక్కానిల మార్గాన్ని నిర్దేశిస్తూ ఉంటుంది. నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షలలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు, డిజి ప్రైమరీ విద్యార్థులు వారి ప్రతిభను చాటారు. నేడు విడుదలైన ఫలితాలలో 15 మంది విద్యార్థులకు పైగా 550 మార్కులు 28 మంది విద్యార్థులకు పైగా 500 మార్కులు సాధించి విజయగర్వంతో వారి తల్లిదండ్రుల, గురువుల ఆశీస్సులతో పాటు పలువురి మన్ననలు పొందారు. ముందుగా అనుషిక 575 మార్కులతో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించగా రెండవ మూడవ స్థానాలలో సిహెచ్ శ్రీఖ 574, రాజ వర్ధన్ 573 గా నిలిచారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదిగి మీ కుటుంబ మరియు సామాజిక సభ్యుల మన్ననలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించామని అనుకోకుండా ఇదే పందాను కొనసాగించి రాబోయే విద్యా దశలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తేనే మీ జీవితం మీరు అనుకున్న విధంగా సాఫీగా సాగుతుందని ఎవరైతే గమ్యం చేరేవరకు విశ్రమించకుండా శ్రమిస్తారో విజయం వారి స్నేహితుడిగా కలకాలం కలిసి వారి వెంట ఉంటుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల అధ్యాపక బృందం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి రాబోయే కాలంలో విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని వారి భవిష్యత్తు బంగారుమయం కావాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రగతిలో విద్యార్థుల ఉత్తీర్ణతలో ఎంతో శ్రద్ధతో విద్యార్థులను విజయతీరాల వైపు నడిపించిన వారి తల్లిదండ్రులకు గీతాంజలి విద్య సంస్థ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.







# ఇండియన్ బ్యాంక్ లాభం 3,103 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 తరంగాలు :** ప్రభుత్వరంగ సంస్థ ఇండియన్ బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చితో ముగిసిన త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.3,103 కోట్ల నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.2,956 కోట్ల లాభంతో పోలిస్తే 5 శాతం వృద్ధిని కనబరిచింది. మొండి బకాయిలు తగ్గుముఖం పట్టడంతో లాభాల్లో వృద్ధి నమోదైందని బ్యాంక్ ఎండీ, సీఈవో బినోద్ కుమార్ తెలిపారు. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.18,599 కోట్ల నుంచి రూ.19,980 కోట్లకు పెరిగినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.18.25 లేదా 182.50 శాతం డివిడెండ్‌ను బోర్డు ప్రకటించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 3.09 శాతం నుంచి 1.98 శాతానికి పడిపోగా, నికర ఎన్‌పీఏ కూడా 0.19 శాతం నుంచి 0.15 శాతానికి దిగొచ్చాయి. అయినప్పటికీ మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.748 కోట్ల నిధులను వెచ్చించింది.

# వ్యవసాయాన్ని పండుగ చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం





- ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 29,తరంగాలు** :వ్యవసాయాన్ని పండుగ చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని వర్ధన్నపేట వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ,ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపెల్లి , ఇల్లంద గ్రామాలలో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ,ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ద్వారా ఏర్పరచబడిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. 3లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం, సన్నాలకు బోనస్, మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వ్యవసాయ యాంత్రికరణకు 50సబ్సిడీ వంటి పథకాలను అమలు చేస్తూ రైతుకు అండగా నిలుస్తుందని తెలిపారు. పంట దిగుబడి పెరగడంతో పాటు నాణ్యత కూడా పెరిగిందని వెల్లడించారు. రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉదేశ్యంతో ప్రభుత్వమే మద్దతు ఇచ్చి దాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు తో సీజన్ కు ప్రభుత్వానికి 5వేల కోట్ల నష్టం వస్తుందని అయినప్పటికీ రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలుకు 23వేల కోట్లు, మక్కల కొనుగోలుకు 5వేల కోట్లు ప్రభుత్వం రుణంగా తీసుకుందని రైతులు పంట అమ్మిన 3,4రోజులలోనే డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయాని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇల్లంద సర్పంచ్ బేతి సాంబయ్య,ఉప్పరపెల్లి సినపెళ్ళి రాజు ,ఏ పి ఎం రమణాచారి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈగ దామోదర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా నాయకులు మరుపట్ల సాయికుమార్ , మండల సి.సి రమాదేవి, చిన్నపేల్లి సారామ్మ,దాడి విజయ, పోతాం లలిత,దాడి సుజాత,చేలుక పెల్లి అనిల్, పసునూరి భాస్కర్,దాడి నర్సయ్య, రాచమల్ల రామ్మూర్తి,అన్నారం రాజు, హమాలి లీడర్ మంద భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన గురుకుల విద్యాసంస్థలు







- మండల టాపర్ గా భూక్య నవ్య 569/600
- చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన భవ్య శ్రీ
- ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు, విక్షిత, భవ్య శ్రీ, అక్సాలు

**పర్వతగిరి, ఏప్రిల్ 29,తరంగాలు :** తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 75 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 100 శాతం ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పి అపర్ణ తెలిపారు. పాఠశాల విద్యార్థిని విక్షిత 549 మార్కులు సాధించి ప్రథమ నిలిచారు. ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన కంజర్ల భవ్యశ్రీ 534 మార్కులతో ప్రతిభను చాటి ద్వితీయ స్థానం వి. అక్సా 532 మార్కులతో తృతీయ స్థానం పొందారు. అంతేకాకుండా 17 మంది విద్యార్థినులు 500కు పైగా మార్కులు సాధించడం ఈ విద్యాసంస్థ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోందని అన్నారు . ఈ విశిష్ట ఫలితాలకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు కృషి తో పాటు తల్లిదండ్రుల సహకారాన్ని ప్రశంసిస్తూ, విద్యార్థినుల కృషిని పలువురు అభినందించినట్లు ప్రిన్సిపల్ అపర్ణ తెలిపారు. అలాగే, మండలంలోని జమాల్పూర్ గ్రామంలో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల పదవ తరగతి ఫలితాలలో మంచి విజయాన్ని సాధించారు. మొత్తం 80 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా 77 మంది ఉత్తీర్ణులై 96.25 శాతం పాస్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాల విద్యార్థినిలు భూక్య నవ్య 569 మార్కులతో మొదటి స్థానం నిలిచారు. అజ్మీర ప్రియాంక 537 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా, బదావత్ గీతిక 536 మార్కులతో తృతీయ స్థానం పొందారు. మొత్తం 13 మంది విద్యార్థినులు 500కు పైగా మార్కులు సాధించడం పట్ల అధ్యాపకులు బృందం వ్యక్తం చేశారు. విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించడంతో ప్రిన్సిపాల్ ఏ.శైలజా రాణి, వైస్ ప్రిన్సిపాల్ వి.రేవతి, అధ్యాపకులు అందరూ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఇటువంటి విజయాలు మరెన్నో సాధించాలని వారిని ప్రోత్సహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వన్నాల వెంకటరమణ

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 29,తరంగాలు** : నూతన వధూవరులను రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆశీర్వదించారు.వరంగల్, ఎల్బీనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు చీరాల మధుకర్ కుమారుడు చి. సందీప్ వివాహము చి.ల. సౌ రశ్మిత తో హనుమకొండ హంటర్ రోడ్లోని గోల్డెన్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరి శంకర్, కాశిబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రోగికి కొత్త జీవితం అందించిన మలక్‌పేట్ యశోదా వైద్యులు

- లివర్ క్యాన్సర్ కు అత్యాధునిక చికిత్స
- ట్యూమర్ మార్కర్ టెస్టుల ద్వారా వ్యాధి గుర్తింపు
- డాక్టర్ రోహిత్ రెడ్డి




నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 29,తరంగాలు : లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించి పునర్జన్మ కల్పించారని రోగి బంధువులు తెలిపారు.అత్యాధునిక చికిత్స అందించిన సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర లు మాట్లాడుతూ హెపటోసెల్యులార్ కార్సినోమా ( హెచ్ సి సి), సాధారణంగా లివర్ క్యాన్సర్‌గా పిలవబడే ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది,వేగంగా ప్రగతిచెందే క్యాన్సర్లలో ఒకటి. ఇది సాధారణంగా క్రానిక్ లివర్ డిసీజ్ (సీ ఎల్ డి ) ఉన్నవారిలో అభివృద్ధి చెందుతుందన్నారు.హెపటైటిస్, ఫ్యాటీ లివర్, మద్యం సేవనం వల్ల కలిగే లివర్ నష్టం,సిరోసిస్ వంటి కారణాల వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఇది ప్రారంభ దశల్లో పెద్దగా లక్షణాలు చూపించదు.బరువు తగ్గడం, ఆకలి తగ్గడం,అలసట,కడుపులో నొప్పి లేదా వాపు, పసుపు వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ఇప్పటికే ముందడుగు వేసి ఉంటుందన్నారు.దీంతో చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడుతూ చికిత్స క్లిష్టంగా మారుతుందన్నారు.హై రిస్క్ వ్యక్తుల్లో క్రమం తప్పకుండా స్క్రీనింగ్, సమయానుకూల పరీక్షలు,ట్యూమర్ మార్కర్ టెస్టులు చేయడం ద్వారా వ్యాధిని తొందరగా గుర్తించడం సాధ్యమవుతుందన్నారు.ఆధునిక వైద్య సాంకేతికతతో ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంబోలైజేషన్ వంటి మినిమల్ ఇన్వేసివ్ చికిత్సలు,మల్టీడిసిప్లినరీ వైద్య సేవలతో క్లిష్టమైన కేసుల్లో కూడా మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో, లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించమని తెలిపారు.ఈ రోగి క్రానిక్ లివర్ డిసీజ్, టైప్-2 డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడని వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, టార్గెటెడ్ థెరపీ అయిన టీ ఏ సీ ఈ చేయాలని నిర్ణయించారు.డా. రోహిత్ రెడ్డి ఎల్ (కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్) పర్యవేక్షణలో, డా. సంకేత్ కులకర్ణి (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్) నేతృత్వంలో ప్రక్రియను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఆసుపత్రుల్లో అత్యాధునిక సాంకేతికత,అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు,సమగ్ర చికిత్స విధానాలతో క్లిష్టమైన క్యాన్సర్ కేసులను విజయవంతంగానిర్వహిస్తున్నాయని తెలిపారు.సమయానికి సరైన నిర్ధారణ,ఆధునిక చికిత్సా విధానాలు, వైద్య బృందాల సమన్వయం ద్వారా రోగులకు మెరుగైన జీవన నాణ్యతను అందించడం తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378

## ఈ-సిగరేట్ తాగుతూ కెమెరాకి దొరికిన రియాన్ పరాగ్

ఐపీఎల్ 2026లో అదిరిపోయే విజయాలతో దూసుకుపోతున్న రాజస్థాన్ రాయల్స్ టీమ్.. పంజాబ్ కింగ్స్ విజయాల పరంపరకు బ్రేక్ వేసి పాయింట్ల పట్టికలో తన సత్తా చాటింది. అయితే ఈ సంతోషం ఎక్కువ సేపు నిలవలేదు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో చేసిన ఒక పని ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మంగళవారం న్యూ చండీగఢ్ వేదికగా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. అయితే రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ జరుగుతుండగా డ్రెస్సింగ్ రూమ్‌లో రియాన్ పరాగ్ వేపింగ్ (ఈ-సిగరేట్) చేస్తూ కనిపించాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ పక్కన ఉండగానే పరాగ్ ఈ-సిగరేట్ తాగుతూ కనిపించాడు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అధికృత ప్రాంతాలు మినహా.. ఛేజింగ్ రూమ్‌లలో లేదా మైదానాల్లో ధూమపానంకు అనుమతి లేదు. అదే సమయంలో 2019 నుంచి భారత్‌లో ఇ సిగరేట్ల విక్రయం, వాడకం పైనా నిషేదం ఉంది. ఒకవేళ పరాగ్ ఇ-సిగరేట్ తాగాడని తేలితే మాత్రం భారతదేశం ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధ చట్టం 2019 కింద అతడికి శిక్ష పడే అవకాశం ఉందని అంటున్నారు.

ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలు శిక్ష, భారీ జరిమానా విధించబడతాయి. అంతేకాకుండా బీసీసీఐ కూడా అతడిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో ఆర్‌ఆర్ 6 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఇదే తొలి ఓటమి. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. పంజాబ్ బ్యాటర్లలో మార్కస్ స్టోయినిస్ (62 నాటౌట్; 22 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (59; 44 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) లు హాఫ్ సెంచరీలు చేశారు. కూపర్ కొన్నోలీ (30; 14 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు), ప్రియాన్ష్ ఆర్య (29; 11 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా ఆడారు. రాజస్థాన్ బౌలర్లలో యశ్ రాజ్ పుంజా రెండు వికెట్లు తీశాడు. జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 223 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఆర్‌ఆర్ బ్యాటర్లలో డోనోవన్ ఫెరీరా (52 నాటౌట్; 26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లు), యశస్వి జైస్వాల్ (51; 27 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు హాఫ్ సెంచరీలు చేశారు. వైభవ్ సూర్యవంశీ (43 ; 16 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లు), శుభమ్ దుబే (31 నాటౌట్; 12 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లు) వేగంగా ఆడారు. పంజాబ్ బౌలర్లలో యుజ్వేంద్ర చాహల్ మూడు, అర్ష్‌దీప్ సింగ్ ఓ వికెట్ పడగొట్టాడు.